# 69వ పుష్పము

69. ఓం శ్రీ సాయి - భక్త మందారాయ నమః

1) నామ పారాయణ ప్రియుడు

మందార మనగా పారిజాతము. జిల్లేడు అని అర్థము. పారిజాతము స్వర్గ వృక్షము. కోర్కెలను తీర్చు కల్పవృక్షము, కామధేనువు, చింతామణి ఈ మూడును స్వర్గమునందే యుండును. స్వామియే స్వర్గము. ఆయన యందు యీ మూడును యున్నాయి. చిత్రావతీ నది యొడ్డున ఒక కొండపై ఒక చింతచెట్టు వున్నది. దానినే ఇప్పడు కల్పవృక్ష మంటారు. చిన్నతనములో తన స్నేహితులను అక్కడకు తీసుకువెళ్ళి, తాను చింతచెట్టు ఎక్కి, ఆ చింతాకు దూసి స్నేహి తులకిచ్చెడివాడు. వారు ఏమి కావాలనుకుంటారో ఆ చింతాకు అది అయ్యెడిది. అది మామిడిపండు కావచ్చును, ఆపిలుపండు, అత్తిపండు, అరటిపండు కావచ్చును. తన సంకల్పము మాత్రముచేతనే, భక్తులు కోరెడి విధముగా ఆ కోరికలు తీర్చేవాడు స్వామి. ఆ వృక్షము కల్పవృక్షమే కాదు సంకల్ప వృక్షము. స్వామి దేశ కాలాతీతుడు. సంకల్పము మాత్రముచే ఇంత విచిత్రమైన సృష్టి చేయగా, చిన్న విషయాల సృష్టి చెప్పడమెందుకు? స్వామి భక్తులకు కొంగు బంగారము వంటివాడు. “పరమేశ్వరునకు ‘ఉన్మత్తశేఖరుడ’ని నామమున్నది. ఆయనకు జిల్లేడు, ఉమ్మెత్త పత్రములు ఇష్టమట. పరమేశ్వరుడు బాలుడు, పిచ్చివాడు, జ్ఞానివలె వుంటాడు” అన్నారు స్వామి. భక్తులకు పారిజాతమువంటి వాడైన స్వామికి నమస్కారము.

2) కవీశ్వరుడైన వాణీస్వరూపుడు

ప॥ ప్రేమ చూపము బ్రహ్మంబు, ప్రేమమయము
ప్రేమ ప్రేమతో సంధింప నీమమగును
గాన ప్రేమను పూర్తిగా గలిగియున్న
అద్వితీయంబు చెందంగ నర్హుడగును ॥

దివ్య అద్వైత దర్శనము (Cont.):

ఉ॥మం॥ యద్వాచానభ్యుదితం ఏ నవాగ భ్యుద్యతే ।
తదేవ బ్రహ్మత్వ విద్ధి । వేదం యదిద ముపాసతే ॥

2) యన్మనసాన మనుతే । ఏ నాహుర్మనోమతం ।
తదేవ బ్రహ్మత్వం విద్ధి । నేరం యదిద ముపాసతే ॥

3) యచ్చక్షుసాన పశ్యతి । ఏవ చక్షూగ్‌షి పశ్యతి ।
తదేవ బ్రహ్మత్వం విద్ధి । నేదం యదిద ముపాసతే ॥

4) యచ్ఛ్రోత్రేణ న శృణోతి । యేన శ్రోత్ర మిదం శ్రుతం ।
తదేవ బ్రహ్మత్వం విద్ధి । నేదం యదిద ముపాసతే ॥

5) యత్ప్రాణేన న ప్రాణతి । యేన ప్రాణః ప్రణీయతే ।
తదేవ బ్రహ్మత్వం విద్ధి । నేదం యదిద ముపాసతే ॥

తా॥ బ్రహ్మమును నేత్రము గాని, వాక్కుగాని, మనసుగాని, చెవిగాని, కళ్ళుగాని, అందుకొనుటలేదు. దానిని మనమెరుంగము. దానిని ఎరింగించు మార్గము కూడా మనకు తెలియదు. అది తెలిసిన దానికంటె వేరైనదిగను, తెలియనిదానికంటె ఉన్నదని పెద్దలు చెప్పగా విన్నారము. ఏది వాక్కు వలన తెలియదో, దేనిచే వాక్కు ప్రకాశించు చున్నదో, అదియే బ్రహ్మమని ఎరుంగుము. దేనిని యిదియని ఉపాశించుచున్నారో, అది బ్రహ్మము కాదు. అట్లే మనస్సు, కళ్ళు, చెవులు, ప్రాణములచే ప్రకాశించుట లేదో, దేనిచే మనస్సు, కళ్ళు, చెవులు, ప్రాణము ప్రకాశింపబడు చున్నదో అది బ్రహ్మమని ఎరుంగుము, ఇది బ్రహ్మమని దేనిని యుపాశించుచున్నారో అది బ్రహ్మము కాదు.

3) సకలతత్త్వ బోధకుడు - సన్నిధి (సనాతన సారథి)

ఎప్పడు మానవుడు సమస్తమును ఆత్మేయనుదానిని అనుభూతికి తెచ్చుకొనునో అప్పడిక తానెట్టి పదార్థమును ఆశింపడు. అంతయు తానేనన్న నిరంతర ఆనందమును అనుభవించుచు అట్టి స్థితిని పొందుటే మానవుని కర్తవ్యం. అట్టి వానిని అందించుటే "సనాతన సారధి విధి" ఇదే భక్తుల పాలిటి పెన్నిధి.

4) సర్వజ్ఞుడు - ఈశావాస్యోపనిషత్తు

ఉ॥మం॥ యస్తు సర్వాణి భూతాని । ఆత్మన్యేవానుపశ్యతి ।
సర్వ భూతేషు చాత్మానం । తతో న విజుగుప్సతే ॥6॥

తా॥ ఏ విద్వాంసుడు సమస్త భూతములు తనకంటె భిన్నములు కావనియు, తాను సమస్త భూతములకంటె భిన్నుడు కాడనియు ఎరుంగునో వాడు ఇతరులను వింద చేయడు అనగా ఇతరులయందు రోత కలుగదు.

ఉ॥మం॥ యస్మిన్ సర్వాణి భూతాని । ఆత్మైనా భూ ద్విజానతః ।
తత్రకో మోహః కశ్శోక । ఏకత్వ మనుపశ్యతి ॥7॥

తా॥ ఏ సమయమునందు యదార్త వస్తువును ఎరింగిన వానికి సమస్తములైన భూతములు తానే ఆయెనో, ఆ సమయమునందు ఏకత్వమును (అనగా ఆత్మ ఒక్కటే యను యదార్థ వస్తువు) గాని, తదితరము లేదు అని ఎరింగిన విద్వాంసుడగువానికి మోహమేది? శోకమేది? అనగా రెండును లేవు.

బృహదారణ్యకోపనిషత్తు

ఉ॥మం॥ యదైత మనుపశ్యత్యాత్మానం దేవమఙ్జసా ।
ఈశానాం భూత భవ్యస్య న తతో విజుగుప్సతే ॥ (4-4-15)

తా॥ ఓ జనకమహారాజా! భూత భవిష్య వర్తమాన కాలమునకు, నియామకుడగు ఈశ్వరుని తన యాత్మగా (తన్నుగా) తెలుసుకొనువాడు సర్వస్వరూపుడై తనకు వేరొక వస్తువు లేకపోవుట వలన, దేనివల్లను భయము లేనివాడై, ఈశ్వరుని వల్ల తన్ను కాపాడుకొన గోరడు. ఇట్లు ఈశ్వరుడే తానగుటవల్లను, తనకు అన్యుడు లేకపోవుట వల్లను ఎవనిని నిందింపడు. తన్నుగానే చూచును.

ఉ॥మం॥ ఆత్మాన్యేవాత్మానం పశ్యతి । సర్వ మాత్మానం పశ్యతి ॥4-4-23॥

తా॥ ఆ పరబ్రహ్మమును తెలిసికొనినవాడు. అనగా జ్ఞానముచే సర్వము తిరస్కరించి, తన్ను తానుగా తెలిసికొనిన వాడు తన దేహేంద్రియాది సముదాయము నందు తన్నుగా చూచుచున్నాడు. సమస్తమను తన్నుగా చూచుచున్నాడు.

5) ప్రేమ స్వరూపుడు

సాధకులు అంతా క్రమశిక్షణతో జీవితాన్ని గడపాలి. విరామములేక అంతరాత్మను తెలిసికొన ప్రయత్నించాలి. వారు బాహ్య సౌఖ్యముల మీదకు పోయే పంచేంద్రియములను అదుపులో పెట్టుకోవాలి. ఎల్లప్పడు పరమాత్మను అనుసంధానము చేయాలి. మనశ్శాంతిని పొందాలి. ఆనందంతో ఉప్పొంగాలి. అద్వితీయ పరమాత్మ ఒక్కరేయని అనుకోవాలి.

దివ్యలీల : ఒక భక్తురాలు తన కుమార్తెతో స్వామి నవరాత్రులకు రమ్మని పంపిన ఆహ్వానము. స్వామి ఫొటో పట్టుకొని కారులో ఒక పల్లెటూరుకు వెళ్ళుతోంది. దారిలో రజాకర్లు (దొంగలు) చుట్టుముట్టారు. స్వామి ఫొటో చూస్తూ ఆమె ధ్యానం చేస్తోంది. పెద్ద వురుములాంటి శబ్దం వినిపించింది. "వారు ఆడవారు, విడిచిపెట్టు" అన్న శబ్దము. అది వినేటప్పటికి రజాకర్లు పారిపోయారు. తరువాత ఆమె పుట్టపర్తికి వెళ్ళినపుడు స్వామి యీ విషయాలు అన్ని జ్ఞాపకం చేసి ఆమెను ఆశీర్వదించారు.

దివ్య చికిత్స : టి.ఎ. పాయి కేంద్ర ప్రభుత్వంలో రైల్వేమంత్రి. కజిత అనే జపాను పారిశ్రామికవేత్త అతని స్నేహితుడు. కజితకు 4 సం॥ కుమార్తె రిక్కి, నడువలేదు. పాయి సలహాతో స్వామిని కజిత దర్శించాడు తన కుమార్తె రిక్కితో. స్వామి అనుగ్రహించి మాత్రలు సృష్టించి యిచ్చి వాడమన్నాడు. ఒక సంవత్సరములో రిక్కికి బాగు అయింది. మామూలుగా తిరుగుతోంది ఆరోగ్యంతో. స్వామిని మరల దర్శించాడు. స్వామి ఆశీర్వదించారు.

దివ్యగాథ : కురుక్షేత్ర యుద్ధం అయిన తరువాత కృష్ణుడు, అర్జునుడు రథంలో గుడారానికి వచ్చారు. అర్జునుడికి అహంకారం వచ్చింది. గుడారము వద్ద అర్జునుడిని రథం దిగమన్నాడు. కృష్ణా! మీరే దిగండి ముందు అన్నాడు అర్జునుడు. వివాదము జరిగింది. అర్జునుడు యిక తప్పక ముందే దిగాడు. కృష్ణుడు ఒక్కసారి క్రిందికి దూకాడు. రథం కాలిపోయింది. కర్ణుడు వేసిన ఆగ్నేయాస్త్రాన్ని కృష్ణుడు త్రొక్కిపట్టి వుంచాడు. కృష్ణుడు ముందు దిగితే రథంతో పాటు

అర్జునుడు భస్మమై యుండెడివాడు.

6) సర్వజన ప్రియుడు - "నేనెవరినో తెలిసికున్నాను" (టి.ఎ.సాయి)

నేను అనేకసార్లు పుట్టపర్తి వెళ్లాను. నా కళ్లముందు బాబా అనేక మహత్యాలు చెయ్యడం స్వయంగా చూచాను. నాకు అనేకమార్లు అనుమానాలు వస్తూ వుండేవి. "నమ్మకం వుండటం అంత తేలిక కాదు". మీకు బాబా ఏమిచేశారు అని అనేకసార్లు అనేకమంది స్నేహితులు అడిగారు. నాకు, నా భార్యకు స్వామి కరుణ అపారంగా వచ్చింది. మా జీవితా లలో అనేక మార్పులు వచ్చాయి. దాని వలన మేము ఆధ్యాతిమకంగా జీవితం గడపడం నేర్చుకున్నాము. ఉన్నత ఆశ యాలు మాకు అలవడ్డాయి. అప్పటినుంచి అనుకునే వాణ్ణి నేను. యింకొకరు నన్ను గురించి చెప్పేవాణ్ణి మాత్రము కాదు. నేన ఎవరో నిజం తెలిసింది. స్వామి అన్నారు. మనము మూడు విధాలుగా వుంటాము.

1) మనము, మనల గురించి అనుకోడం

2) యితరులు, మనల గురించి అనుకోడం

3) మనము, నిజంగా ఎటువంటివారము. ఈ మూడవది సత్యము. నిజంగా మానవత్వము కలిగి, మనుష్యుడు లాగా జీవిస్తున్నాను. అది యితరులు అనుకున్నంత స్వల్ప ఆశీర్వచనము కాదు.

7) స్తుతిప్రియుడు - దివ్య భజన

జై సీతారాం। రాం రాం రాం।
జై రాధేశ్యామ్। శ్యాం శ్యాం శ్యాం ॥జై॥
జయ జయ రాం రాం సీతారాం
జానకి జీవన। రాజారాం
రాధా మాధవ। మేఘశ్యాం
జయ జయ శ్యాం శ్యాం। రాధేశ్యాం ॥జై॥

దివ్య భక్తి యోగం (Cont.): భక్తుడు, భగవంతుని మీద మనస్సు నిల్పాలి. యేలయనిన "స్మర్తవ్యః సతతం విష్ణు ర్విస్మర్తవ్యోన జాతుచిత్। సర్వేవిధి నిషేధా। స్యురేతయోరేవ కింకరాః" అనగా, భగవంతుని నిరంతరము స్మరింప నగును. విధి నిషేధములన్నియు దీనియొక్క కింకరులే (భక్తి రసామృత సింధూరము). భగవంతునికి భక్తుడు కావాలి, పూజించాలి, నమస్కరించాలి. భక్తుడు భగవంతునికి అత్యంత ప్రియుడు. ఈ విషయము భగవంతుడే సత్య ప్రతిజ్ఞా పూర్వకముగా నడుపుచున్నాడు. భగవంతుని పొందుటకు యిదే సరియైన మార్గము. సకల ధర్మాధర్మముల అను ష్ఠానము పరిత్యజించాలి. ఎందుకంటే ధర్మాధర్మములనగా వర్ణాశ్రమ ధర్మములు, సామాన్య ధర్మములు. అధర్మము అం టే "నా విరతో దుశ్చరితా న్నా శాంతో నా సమాహితః। నా శాంత మానసోవాపి ప్రజ్ఞానే నైవ మాప్నుయాత్ ॥ (కఠ 1-2-24) అనగా దుర్మార్గము నందు ప్రవేశించిన వాడును, ఏకాగ్ర చిత్తము లేనివాడును, లయమొందని మనస్సుగలవాడును, జ్ఞాని కాజాలడు. ప్రజ్ఞానము చేత మాత్రము ఆత్మను పొందగలడు. ధర్మాధర్మముల అభిమానమున్న వానికి గూడా ఈ జ్ఞానము లభింపదు. పాపము బంధమైనట్లు, పుణ్యము కూడా ఆత్మకు బంధమే. భగవంతుడు గర్భ జన్మ జరామృత్యు వర్జితుడు, సర్వాత్ముడు. పరమేశ్వరుని ఒక్కనిచే ఆత్మరూపమున ఆశ్రయించాలి. భగవంతుడు గాక మరి యేదియు లేదని దృఢనిశ్చయుడు కావాలి. ఇట్టి నిశ్చిత బుద్ధిగల భక్తునకు భగవంతుడే తన స్వరూపమును ప్రక టించి, ధర్మాధర్మ బంధనములగు పుణ్యపాపముల నుండి భక్తుడు విముక్తుడగును. కనుక భక్తుడు శోకింప కూడదు.

8) వేదాంతవేద్యుడు - (సర్వసారోపనిషత్తు)

ఉ॥మం॥ సత్యం జ్ఞాన మనంత మానందం। సర్వ శరీరోపాధి నిర్ముక్తం।
కటకమ కుటాద్యుపాధి రహిత। సువర్ణ గన వద్విజ్ఞాన మన
చిన్మాత్ర స్వభావ యాత్మ చైతన్యం। బ్రహ్మాయదవ భాసతే।
తద విదోపాధికం। త్వంపదార్థ। స్వప్రత్యాగాత్మ ॥
సత్య జ్ఞానమనంత మానందం। సర్వజ్ఞాత్మాద్యుపేతం। మాయో
పాధికమ్। తత్ పదార్థః పరమాత్మా ॥

**ఓం తత్సత్**